


# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

మంగళవారం, 04 మార్చి 2025







## జిల్లా, డివిజన్, సెక్షన్ స్థాయి ఆర్ & బి అధికారులపై జనవాణిలో ఫిర్యాదు



శతఘ్ని న్యూస్: శంఖవరం మండలం కత్తిపూడి వయా రౌతులపూడి నుండి తుని వెళ్ళు ఆర్ & బి రోడ్డు సంబంధించిన పికె రోడ్డు పేరుతో పిలవబడే ఆర్ & బి రోడ్డుకు సంబంధించిన శంఖవరం, కొంతంగి, నెల్లిపూడి గ్రామాల రెవెన్యూ పరిధిలో ఆర్ & బి రోడ్డుకు ఇరువైపులా ఉన్న నిద్రగన్నేరు, మర్రి, తాడి చెట్లు భారతదేశం స్వతంత్ర్యానికి పూర్వం నుండి నేటికి సజీవంగా ఉన్న చెట్లను ఏ విధమైన ఆర్ & బి అధికారుల, ఫారెస్ట్ అధికారుల అనుమతులు లేకుండా ది:07-02-2025వ తేదిన నరికి వేస్తున్న సందర్భంలో చెట్లు నరికివేతను నిలుపదల చేసి వెంటనే రౌతులపూడి ఆర్ & బి సెక్షన్ జే.ఈ, తుని ఆర్ & బి డివిజన్ డిఇఇ ఫిర్యాదు చేసినా కానీ అక్రమంగా చెట్లు నరికి వేసిన వారిపై ఏ విధమైన చర్యలు తీసుకోలేదని ది:10-02-2025వ తేదీన రిజిస్టర్ పోస్టు ఎసికె ద్వారా జిల్లా కలెక్టర్, కాకినాడ జిల్లా, ఆర్ & బి కాకినాడ సర్కిల్ ఎస్.ఈ ఫిర్యాదు చేసినా కానీ నేటికి అనగా ది:03-03-2025వ తేది వరకు ఆక్రమంగా చెట్లు నరికివేసి సంఘటనపై జిల్లాస్థాయి అధికారులు కనీసం స్పందించకపోవడంతో ప్రభుత్వాస్థులును పట్టపగలు నాశనం చేస్తే ఈ విధంగా ప్రభుత్వానికి తెలియజేసిన కాని చర్యలు తీసుకొనకపోవడం నన్ను కొంత అసహనానికి గురి చేసింది. ఇది రాష్ట్ర ప్రజాప్రతినిధులు అడవులు, పర్యావరణ శాఖ మంత్రికి, రోడ్డు & భవనాల శాఖ మంత్రికి, రాష్ట్రస్థాయి అధికారులు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, కార్యదర్శులు రోడ్లు & భవనాల శాఖ, అటవీ శాఖ, పర్యావరణ శాఖ, ఆర్థిక శాఖ వార్లకు పిర్యాదు చేద్దామనే ఉద్దేశంతో 03-03-2025 తేదీ సోమవారం రాష్ట్రరాజధాని అమరావతి మంగళగిరి జనసేనపార్టీ కార్యాలయంలో కొణిదల పవన్ కళ్యాణ్ నిర్వహిస్తూన్నా జనసేన ప్రజావాణి కార్యక్రమంలో రాష్ట్ర జనసేన ప్రదాన కార్యదర్శి & రాష్ట్ర ఎం.ఎస్.ఎం.ఈ చైర్మన్ తమ్మిరెడ్డి శివశంకర్, రాష్ట్ర జనసేన కార్యదర్శి అమ్మిశెట్టి వాసులకు ఫిర్యాదు చేయడం జరిగింది. సదరు సమస్యపై పిర్యాదును రిజిస్టర్ పోస్టు విత్ ఎసికె ద్వారా ఆంధ్రప్రదేశ్ అటవీ పర్యావరణ శాఖ మంత్రివర్యులు పవన్ కళ్యాణ్ కు, ఆర్ & బి శాఖ మంత్రివర్యులు బీసీ జనార్దన్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రోడ్లు భవనాల శాఖ, కార్యదర్శి అటవీశాఖ, కార్యదర్శి పర్యావరణ శాఖ, కార్యదర్శి రెవిన్యూ కార్యదర్శులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ సచివాలయం, వెలగపూడి పేరున ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సెక్షన్ స్థాయి, డివిజన్ స్థాయి, జిల్లాస్థాయి ఆర్ అండ్ బి అధికారులు ఇంకా వైసీపీ ప్రభుత్వం మత్తులోనే ఉండి కలప అక్రమంగా తరలించిన ఆక్రమణదారులకు తగు మద్దతునిస్తూ నేను ఫిర్యాదు చేసిన కానీ ఏ రాజకీయ ప్రయోజనాలు ఆశించి ఇప్పటివరకు అనుమతులు లేకుండా చెట్లను నరికివేసిన వారిపై ఏ విధమైన చర్యలు తీసుకుని ఉండలేదొ నాకు అర్ధం కావడం లేదు. బహిరంగంగా పట్టపగలు 3 రోజులు పాటు చెట్లను నరికి వేసిన వ్యక్తులను ఏ ప్రయోజనాల కోసం జిల్లా స్థాయి, డివిజన్ స్థాయి, సెక్షన్ స్థాయి అధికారులు కాపాడుతున్నారో అర్థం కాని పరిస్థితిలో నేను ఉన్నాను. అధికారులకు రాబోయే రోజుల్లో ఇది మంచి పద్దతి కాదని, భవిష్యత్తులో అధికారులు, అవినీతిపరుల అవినీతిని ఎల్లప్పుడూ ఎండగడుతూనే ఉంటానని మేకల కృష్ణ జనవాణిలో పిర్యాదు చేసారు.

SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
మంగళవారం, 04 మార్చి 2025




## 14వ తేదీన జరగబోయే జనసేన పార్టీ ఆవిర్భావ సభను విజయవంతం చేయండి



**యు.డి.ఏ చైర్మన్ మరియు జనసేన పార్టీ కాకినాడ జిల్లా అధ్యక్షులు తుమ్మల రామస్వామి బాబు**

శతఘ్ని న్యూస్: కాకినాడ పార్లమెంట్ పరిధిలో ఉన్న తుని నియోజకవర్గంలో జనసేన నాయకులతో జనసేన పార్టీ ఆవిర్భావ సభ కోసం సన్నాహక సభను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన జనసేన పార్టీ కాకినాడ జిల్లా అధ్యక్షులు తుమ్మల రామస్వామి బాబు మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన తర్వాత పెద్ద పండుగల జరుపుకునే జనసేన పార్టీ ఆవిర్భావ సభను ప్రతి ఒక్కరు విజయవంతం చేసి కేంద్ర స్థాయిలో మన పార్టీ బలాన్ని జనసేన నాయకుల సత్తాని చాటిచెప్పే విధంగా పనిచేయాలని జనసేన నాయకులుకు పిలుపునిచ్చారు. అదేవిధంగా జనసేన పార్టీలో పని చేసే ప్రతి ఒక్కరికి పవన్ కళ్యాణ్ సముచిత స్థానం కల్పిస్తారని, పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేసి ఏటువంటి ఇబ్బందులు పడకుండా పార్టీని ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తుని నియోజకవర్గ సమన్వయకర్తలు అత్తి సత్యనారాయణ, నల్లం వాసు, నియోజకవర్గ పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ చోడిశెట్టి గణేష్, తొండంగి మండలం అధ్యక్షుడు, సోమిశెట్టి వీర్రాజు నాయుడు, బోనం వీర వెంకట సత్యనారాయణ చినబాబు, దండెం రామకృష్ణ, జనసేన వీర మహిళలు, కార్యకర్తలు అధిక సంఖ్యలో కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఘనంగా రాచమడుగు చందు, సుందర్ ల జన్మదిన వేడుకలు

జనసైనికుల కోలాహలం నడుమ యంగ్ అండ్ డైనమిక్ లీడర్స్ జనసేన నాయకుల జన్మదిన వేడుకలు

బైక్ ర్యాలీలతో వెల్లి తమ స్వగృహం నందు జన్మదిన వేడుకలు నిర్వహించిన జనసేన నాయకులు..

శతఘ్ని న్యూస్: నంద్యాల: సోమవారం యంగ్ అండ్ డైనమిక్ జనసేన నాయకులు రాచమడుగు చందు, రాచ మడుగు సుందర్ ల జన్మదినం పురస్కరించుకొని జనసైనికులు, అభిమానులు, ఆత్మీయుల మధ్య సంబరాలు నిర్వహించారు. టపాసులు, జనసైనికుల జై జనసేనా అనే నినాదాల నడుమ గజమాలతో రాచమడుగు సుందర్ రాచమడుగు చందును శాలువాలతో ఘణంగా సన్మానించి జనసైనికులు ఏర్పాటుచేసిన భారీ కేకును రాచమడుగు సుందర్ రాచమడుగు చందు కట్ చేసి సంతోషాలను పంచుకున్నారు. ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు గురు మాట్లాడుతూ నీతి నిజాయితీలకు అద్దం పడుతూ జనసేనాదిపతి పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలతో ముందుకు వెళుతూ.. సొంత నిధులతో ఎంతోమందికి సహాయ సహకారాలను అందిస్తూ పార్టీలో ఎలాంటి పదవులను ఆశించకుండా.. పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ ముందుకు సాగుతున్న రాచమడుగు చందు, రాచమడుగు సుందర్లను అభినందిస్తూ వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా జనసేన నాయకులు రాచమడుగు సుందర్ మాట్లాడుతూ తమ ఇద్దరు సోదరులపై ఇంత అభిమానాన్ని చూపిస్తున్న జనసైనికులు, వీరనారిమణులకు కృతజ్ఞత, ధన్యవాదాలు తెలియజేశారు. తమకు పార్టీలో ఎలాంటి పదవులు ఆశించడం కన్నా తమ పార్టీని బలోపేతం చేసుకుంటూ.. తమ నాయకుడు అడుగుజాడల్లో ముందుకు వెళుతూ.. పార్టీ సిద్ధాంతాలతో ముందుకు వెళ్తామంటూ తమపై ఇంత ప్రేమను అభిమానం చూపిస్తున్న ప్రతి ఒక్కరికి పార్టీ తరపున అన్ని విధాలాగా అండగా ఉంటామంటూ జనసేన నాయకులు రాచమడుగు సుందర్, రాచ మడుగు చందు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు, అభిమానులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## నరసాపురానికి ఎక్కువ నిధులు కేటాయించండి: ఎమ్మెల్యే నాయకర్



శతఘ్ని న్యూస్: రాబోయే 2027 గోదావరి పుష్కరాల్లో నరసాపురం నియోజకవర్గానికి ఎక్కువ నిధులు కేటాయించాలని నర్సాపురం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ అసెంబ్లీ వేదికగా విజ్ఞప్తి చేశారు. సోమవారం ఆయన మాట్లాడుతూ గోదావరి వరదలు వచ్చిన సమయాల్లో నరసాపురం పట్టణం మొత్తం మునిగిపోతుందని గుర్తు చేశారు. కనుక పుష్కరాల్లో భాగంగా అధిక నిధులు కేటాయించి, నివారణ చర్యలు తీసుకోవాలని కోరారు.

## ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయండి: దుగ్గిశెట్టి

**★జనసేన ఆవిర్భావ పోస్టర్ ను ఆవిష్కరించిన జనసేన నగర అధ్యక్షుడు దుగ్గిశెట్టి**

శతఘ్ని న్యూస్: నెల్లూరు: మార్చ్ 14న ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని పిఠాపురంలో జరగనున్న జనసేన ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని జనసేన నెల్లూరు నగర అధ్యక్షుడు దుగ్గిశెట్టి సుజయ్ బాబు కోరారు. సోమవారం నెల్లూరు నగరంలోని మాగుంట లేఔట్ లో ఉన్న జనసేన నెల్లూరు నగర కార్యాలయంలో జనసేన ఆవిర్భావ దినోత్సవంకి సంబంధించి వాల్ పోస్టర్ లను సుజయ్ బాబు, జనసైనికులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సుజయ్ బాబు మాట్లాడుతూ జిల్లా పర్యవేక్షకులు, ఏపీ టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్ కుమార్ సారథ్యంలో జనసైనికులు అందరూ ఈ నెల 14న పిఠాపురంలో జరగనున్న ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలిరావాలని అన్నారు. జనసేన అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలో జనసేన ఆవిర్భావ దినోత్సవం జరుగుతుందని, అది కూడా జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురంలో జరగటం సంతోషంగా ఉందన్నారు. నగరంలోని 54 డివిజన్ ల నుంచి జనసైనికులు భారీగా తరలివచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు.



## ఆవిర్భావ దినోత్సవాన్ని జిల్లా ప్రజలందరూ విజయవంతం చేయాలి: కొరికాన రవి కుమార్




శతఘ్ని న్యూస్: శ్రీకాకుళం జిల్లా కేంద్రంలో పార్లమెంట్ సమన్వయకర్త కొరికాన రవికుమార్ జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవ సన్నాహక సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సమావేశనికి శ్రీకాకుళం జిల్లా నియోజకవర్గ ఇన్చార్జిలు, మండల అధ్యక్షులు మరియు కార్యవర్గం హాజరవడం జరిగింది. పదేళ్ల తర్వాత మనం విజయం సాధించిన తర్వాత జరిగే మొదట ఆవిర్భావ దినోత్సవం ప్రతి ఒక్కరూ హాజరై ఈ కార్యక్రమాన్ని మరింత విజయవంతం చేయాలని అలాగే ప్రతి ఒక్క గ్రామం నుంచి అలాగే పంచాయతీ నుంచి జనసైనికులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొనాలని ఇన్చార్జిలందరూ ప్రముఖ పాత్ర పోషించాలని దిశా నిర్దేశం చేయడం జరిగింది.

## రోడ్డుప్రమాద బాధితులను ఆసుపత్రికి తరలించిన కూటమి నాయకులు



శతఘ్ని న్యూస్: రంపచోడవరం పందిరి మామిడి సెంటర్ లో సోమవారం రాత్రి రెండు బైకులు ఢీకొనడం వలన గాయపడ్డ వారిని రంపచోడవరం నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు విజయభాస్కర్ అడ్డతీగల జనసేన పార్టీ నాయకులు కుప్పాల జయరాం, సాయి రాజవొమ్మంగి జనసేన పార్టీ మండల అధ్యక్షులు బోదిరెడ్డి త్రిమూర్తులు, లోకేష్ అంబులెన్స్ ఎక్కించి ఆసుపత్రికి తరలించడం జరిగింది.

శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
మంగళవారం, 04 మార్చి 2025







## చీపురుపల్లి జనసేన ఆధ్వర్యంలో ఆవిర్భావ సభ పోస్టర్ ఆవిష్కరణ

శతఘ్ని న్యూస్: చీపురుపల్లి నియోజకవర్గంలో గౌరవ జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు గౌరవ పీఏసి సభ్యులు నాదెండ్ల మనోహర్ సూచనల మేరకు జనసేన పార్టీ 11వ ఆవిర్భావ సభ వాల్ పోస్టర్ ను స్థానిక పార్టీ కార్యాలయంలో పార్టీ ఇంచార్జ్ విసినిగిరి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో విడుదల చేయడం జరిగింది. మార్చి 14న పిఠాపురంలో జరగబోవు జనసేన పార్టీ 11వ ఆవిర్భావ దినోత్సవ సభ జనసేన పార్టీ యొక్క దిశ దశను మార్చే సభగా అధికారం చేపట్టిన తర్వాత డిప్యూటీ సీఎం హోదాలో శ్రీ పవన్ కళ్యాణ్ గారు చేస్తున్న మొదటి ఆవిర్భావ సభకు భారీ సంఖ్యలో జనసైనికులు, వీరమహిళలు భారీ ఎత్తులో పాల్గొనీ జయప్రదం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో గుర్ల జనసేన పార్టీ మండల అధ్యక్షులు యడ్ల సంతోష్, గజపతినగరం మండల పార్టీ అధ్యక్షులు మునకాల జగన్, ప్రోగ్రాం కమిటీ మెంబర్ దుర్గాప్రసాద్, ఎచ్చెర్ల లక్ష్మనాయుడు, చందక బాల, కిషోర్, సబ్బి సింహాచలం, ఆదినారాయణ స్వామి నాయుడు, సత్యనారాయణ పాండు జనసేనశంకర్, మరియు నియోజకవర్గ నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.




## ప్లాస్టిక్ నివారణకు చర్యలు తీసుకోవాలి..!



శతఘ్ని న్యూస్: అన్నమయ్య జిల్లా కలెక్టరేట్ నందు స్పందనలో గౌరవ జిల్లా కలెక్టర్ చమకూరి శ్రీధర్ కి రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు రామ శ్రీనివాస్ మరియు జనసేన, కూటమి నేతలతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రామ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రస్తుతం ప్లాస్టిక్ ఎక్కువ తయారు కావడం వలన ప్రజలందరూ ఎక్కువ ప్లాస్టిక్ వస్తువులను వాడడం వలన తీవ్రత ఎక్కువ కావడంతో చాలా రకాలుగా ప్రజలు అనారోగ్య సమస్యలు భారిన పడుతున్నారని గుర్తు చేశారు. అదే క్రమంలో అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా ప్లాస్టిక్ కవర్లను గ్లాసులను టి కప్పులను మరియు తదితర ప్లాస్టిక్ సంబంధించిన వస్తువులను నివారించి, ఎన్డీయే కూటమి ప్రభుత్వంలో ప్రజా ఆరోగ్యాల దృష్ట్యా ప్లాస్టిక్ నివారణకు తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాల వారీగా క్షేత్ర స్థాయిలో ప్లాస్టిక్ వాడకం వల్ల జరిగే ప్రమాదాన్ని ప్రజలకు అవగాహన సదస్సులు ద్వారా అరికట్టాలన్నారు. అలానే బీసీ ఉపకులాలలోని కుమ్మర కులస్తులకు వృత్తి రీత్యా మట్టితో తయారయ్యే వస్తువుల వాడకం తగ్గడంతో ఆ సామాజిక వర్గానికి జీవనోపాధి కరువై అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు. పై విషయాలను వెంటనే పరిగణలోకి తీసుకుని కుమ్మరి కులస్తులకు కూటమి ప్రభుత్వం ద్వారా ప్రోత్సాహకంగా మట్టితో తయ్యార్ అవ్వే అన్ని రకాల వస్తువులకు ప్రాధాన్యత కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు రామణగౌడ, తెలుగుదేశం రాజంపేట పార్లమెంటరీ మహిళా కార్యదర్శి మరియు రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి మల్లూరు సునీత, జనసేన, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

## జి.ఎం.సి బాలయోగికి ఘననివాళులు

శతఘ్ని న్యూస్: దివంగత లోక్ సభ స్పీకర్ జి.ఎం.సి బాలయోగి 23వ వర్ధంతి సందర్భంగా బాలయోగి ఘాట్ లో అమలాపురం పార్లమెంటు సభ్యులు గంటి హరీష్ మాధుర్ తో పాటు ఘననివాళులు అర్పించిన జనసేన పార్టీ నాయకులు కల్వకొలను తాతాజీ, శిరిగినీడి వెంకటేశ్వరరావు, లింగోలు పండు, నల్లా వెంకటేశ్వరరావు, కంకిపాటు గోపి, పరమట చిట్టిబాబు యాళ్ళ బిందాస్.



## రాష్ట్ర పండుగగా నూకాలమ్మ జాతర

★జాతర ఏర్పాట్లపై సీఎం సానుకూల ప్రకటన హర్షనీయం: పిఆర్పీ గోవింద్

శతఘ్ని న్యూస్: ఉత్తరాంధ్రలోని ప్రసిద్ధ దేవాలయం అయిన అనకాపల్లి శ్రీశ్రీశ్రీ నూకాంబిక అమ్మవారి కొత్త అమావాస్య జాతరను రాష్ట్ర పండుగగా ప్రకటించాలని అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ, సీఎం నారా చంద్రబాబు నాయుడుకి వినతిపత్రం అందించగా, ఆయన సానుకూలంగా స్పందిస్తూ, నూకాలమ్మ జాతరను రాష్ట్ర పండుగగా ప్రకటించేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని పిఏ రవిచంద్రను ఆదేశించగా, ప్రకటనకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఇటీవల సీఎంఓ నుండి లెటర్ రావడం నియోజకవర్గ ప్రజలకు అనకాపల్లి బెల్లం లాంటి తీపివార్త అని కశింకోట మండల జనసేన ప్రధాన కార్యదర్శి కర్రి గోవింద్ (పిఆర్పీ గోవింద్) అన్నారు. ఈ సందర్భంగా అనకాపల్లి నూకాంబిక అమ్మవారిని సతీసమేతంగా దర్శించగా, ఆయనతో పాటు మండల జనసేన నాయకులు గొంతిన ఈశ్వరరావు, కలగ శ్రీనివాసరావు, అఖిల్ శ్రీను, మండే శ్రీను, కడిమి నాగ చిరంజీవి, రావి చంటి, మణికంఠ గూడెపు, గనిరెడ్డి దినేష్, పవన్ నాయుడు, మజ్జి బాబ్జి, కర్రి లోవరాజు, ఐనాల నాయుడు, ఊడి నూకరాజు, కొర్ని బెన్నయ్య, పిల్లి సతీష్, గుదిబండ జాన్, వీర మహిళలు శనివాడ లక్ష్మి, ఆశ తదితరులు అమ్మవారిని దర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి ప్రస్థానం గురించి మాట్లాడుతూ తొమ్మిది శక్తి రూపాలలో ఒకటైన అనకాపల్లి శ్రీ నూకాలమ్మ జాతర రాష్ట్ర పండుగగా నిర్వహిస్తామని 2024 ఎలక్షన్ ప్రచారంలో పవన్ ఖళ్యాన గారి వారాహి యాత్రలో భాగంగా నాడు హామీ ఇచ్చి, అది నేడు ఇంత వేగంగా కార్యరూపం దాల్చడం అమ్మవారి అనుగ్రహంతో కూటమి ప్రభుత్వ పనితీరుకు నిదర్శనం అని, గెలిచిన అనంతరం అమ్మవారి దర్శనం చేసుకుంటానని నాడు చెప్పిన మాట ప్రకారం పవన్ కళ్యాణ్ గారు అమ్మవారిని దర్శించి అనంతరం అమ్మ ఆశీస్సులతో డిప్యూటీ సీఎంగా సేవలు అందించడం ఆనందంగా ఉందని పిఆర్పీ గోవింద్ అన్నారు. అనకాపల్లి నూకాంబిక ఆలయం అతి ప్రాచీన ఆలయాల్లో ఒకటని, 1450 లో నిర్మించగా, 1611 లో కాకర్లపూడి అప్పలరాజు పాయకరావు ఆలయాన్ని పునరుద్ధరించినట్లు చరిత్ర చెబుతోందని, 1937లో దేవాదాయ శాఖ స్వాధీనం చేసుకున్న నాటి నుండి నేటి వరకు సుమారు 9 దశాబ్దాల అనకాపల్లి వాసుల కళను సాకారం చేసిన కూటమి ప్రభుత్వానికి, సీఎం చంద్రబాబు గారికి, ప్రత్యేక చొరవ తీసుకున్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారికి, ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, ఎంపీ సీఎం రమేష్, ఏపీయూఎఫ్ఐడిసీ చైర్మన్ పీలా గోవింద, మాజీ మంత్రి దాడి వీరభద్రరావు, మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగజగదీష్, జనసేన ఇంచార్జ్, డైనమిక్ లీడర్ భీమరశెట్టి రాంకీ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.





# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

మంగళవారం, 04 మార్చి 2025







SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

మంగళవారం, 04 మార్చి 2025




## ఆవిర్భావ సభ పోస్టర్ ఆవిష్కరించిన నెల్లూరు జనసేన నాయకులు



శతఘ్ని న్యూస్: నెల్లూరు, జనసేన పార్టీ ఆవిర్భావ సభ పోస్టరును నెల్లూరు గోమతి నగర్ లో సోమవారం జనసేన నాయకులు ఆవిష్కరించడం జరిగింది. జనసేన పార్టీ పేదల సంక్షేమం కోసం ఏర్పాటుచేసిన పార్టీ అని ఆ పార్టీ సీనియర్ నేత, కోర్ కమిటీ సభ్యుడు నూనె మల్లికార్జున యాదవ్ అన్నారు. ఆ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. విలువలు విశ్వసనీయతకు అద్దం పట్టే పార్టీ జనసేన అని వ్యాఖ్యానించారు. పార్టీని స్థాపించిన అనతకాలంలోనే ప్రజల ఆదరణ పొందడం జరిగిందన్నారు. అందుకే గత ఎన్నికల్లో 21 సీట్లకు గాను 21 సీట్లు గెలుపొందడం జరిగిందన్నారు. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను క్రమం తప్పకుండా అమలు చేస్తున్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ – జిల్లాలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అట్టహాసంగా నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. క్షేత్రస్థాయిలో జెండా పండుగ అంబరాన్ని అంటేలా చేయాల్సి ఉంది అన్నారు. ప్రతి కార్యకర్త గర్వంగా చెప్పుకునే పార్టీగా నిలవాలని, జిల్లాలో ఇప్పటికే సభ్యత నమోదులో రికార్డు సాధించాం అన్నారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సొంతం చేసుకుంటామని తెలిపారు. జనసేన పార్టీ జాతీయ మీడియా అధికార ప్రతినిధి, టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్ కుమార్ సారథ్యంలో జిల్లాలో పటిష్టమైన పార్టీగా రూపుదిద్దుకుంటుందన్నారు. జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈనెల 14వ తేదీన పిఠాపురం ప్రత్యేక బస్సుల ద్వారా బయలుదేరి వెళ్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నూనె మల్లికార్జున యాదవ్, సుందరామి రెడ్డి, గునుకుల కిషోర్, వై రవి, కృష్ణారెడ్డి, ఆఫీస్ ఇంచార్జి జమీర్ మరియు జనసేన నాయకులు, వీరమహిళలు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు డా. కందుల ఆర్థిక సహాయం



శతఘ్ని న్యూస్: విశాఖ దక్షిణ నియోజకవర్గం: స్థానిక 34వ వార్డు తారకరామా కాలనీలో మృతి చెందిన పి.రవణమ్మ కుటుంబానికి విశాఖ దక్షిణ నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు, 32వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ కందుల నాగరాజు అండగా నిలిచారు. వారికి కుటుంబాన్ని ఆదుకున్నారు. మృతి చెందిన రవణమ్మ అంత్యక్రియలకు ఆయన ఆర్థిక సహాయం చేసారు. ఈ సందర్భంగా డాక్టర్ కందుల నాగరాజు మాట్లాడుతూ మానవ సేవే, మాధవ సేవ అన్నారు. ప్రతి ఒక్కరూ మానవత్వంతో స్పందించి సాటి వారికి సహాయం చేయాలని కోరారు. సేవే దైవం అని చెప్పారు. ఎటువంటి స్వార్థం లేకుండా ఇతరులకు సహాయం చేయడం వలన చాలామందికి స్ఫూర్తిగా నిలుస్తామని అన్నారు. వార్డు పరిధిలోనే కాకుండా నియోజకవర్గ పరిధిలో కూడా తన సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కె.కృష్ణ, భారతి, చిన్ని తదితరులు పాల్గొన్నారు.

## ఆవిర్భావ దినోత్సవ వేడుకలు విజయవంతం చేద్దాం

★ఛలో పిఠాపురం పోస్టర్లను ఆవిష్కరించిన జనసేన పార్టీ నాయకులు

★జనసేనపార్టీ ఆవిర్భావం నుండి అభివృద్ధి వరకు తోడు ఉన్న ప్రతి ఒక్కరు ఈ వేడుకల్లో పాల్గొనాలి అని పిలుపునిచ్చిన పార్వతీపురం జనసేనపార్టీ నాయకులు చందక అనీల్

శతఘ్ని న్యూస్: పార్వతీపురం నియోజకవర్గం జనసేన పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులు చందక అనీల్ అధ్యక్షతన ముఖ్య నాయకులు సమావేశం అయ్యారు. మార్చి 14న పిఠాపురం చిత్రాడలో జరగనున్న జనసేన 12వ ఆవిర్భావ సభ చరిత్రలో నిలిచిపోతుందని, జనసేనపార్టీ ఆవిర్భావం నుండి అభివృద్ధి వరకు తోడు ఉన్న ప్రతి ఒక్కరు ఈ వేడుకల్లో పాల్గొని ఆవిర్భావ దినోత్సవ వేడుకలు విజయవంతం చెయ్యాలని పార్టీ నాయకులు, జనసైనికులు మరియు వీరమహిళలు అందరూ హాజరై కలిసికట్టుగా పండగ జరుపుకుందాం అని పార్వతీపురం జనసేనపార్టీ నాయకులు అన్నారు. అనంతరం ఛలో పిఠాపురం పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ వారియొక్క అభిప్రాయాలు చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్వతీపురం జనసేనపార్టీ సీనియర్ నాయకులు చందక అనీల్, నెయ్యిగాపుల సురేష్, సిరిపురపు గౌరీ, భమిడిపాటి చైతన్య, రెడ్డి నాగరాజు, గునాన నరేష్, బంటు శిరీష్, చింతాడ ముఖేష్, అన్నాబత్తుల దుర్గ, నెయ్యిగాపుల సంతోష్, వహాబ్, సంబాణ రమేష్, కోరాడ మౌళి, పోట్నూరు రేవంత్, గేదెల వంశీ, పతివాడ వంశీ, వీరపిండి గణేష్, సంబన కుర్మారావు, కునుకు రమేష్, బూర్లి కిరణ్, రెడ్డి కామేష్ తదితరులు మరియు జనసైనికులు పాల్గొన్నారు.




## కార్యక్రమంలో పాల్గొన్న వి.సి, రిజిస్ట్రార్ తదితరులు

**కార్యక్రమంలో పాల్గొన్న వి.సి, రిజిస్ట్రార్ తదితరులు**



శతఘ్ని న్యూస్: నూతనంగా ఏర్పడిన ఆంధ్ర కేసరి యూనివర్శిటీ నందు ప్రస్తుతం పరిశోధనల కోసం చేరిన స్కాలర్లు, వారికి అనునిత్యం సూచనలు, సలహాలను అందించనున్న రీసెర్చ్ డైరెక్టర్లకు దిక్సూచిగా ఉపయోగపడనున్న "ఆంధ్ర కేసరి యూనివర్శిటీ పరిశోధక నిభంధనావళి "పుస్తకాన్ని సోమవారం సాయంత్రం స్థానిక ఆంధ్ర కేసరి యూనివర్శిటీ వి.సి ఛాంబర్ నందు ఉప కులపతి ప్రొఫెసర్ డి.వి.ఆర్. మూర్తి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి హరిబాబు తదితరులు లాంఛనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వి.సి.ప్రొఫెసర్ మూర్తి మాట్లాడుతూ ఈ పరిశోధక నిభందనావళి పుస్తకం ప్రస్తుత సమయంలో ఆంధ్ర కేసరి యూనివర్శిటీ పరిధిలో నూతనంగా పరిశోధక విద్యార్థులుగా చేరిన రీసెర్చ్ స్కాలర్లకు, అదే సమయంలో రీసెర్చ్ గైడ్లకు ఎంతగానో ఉపకరిస్తుందని అన్నారు. అంతే కాకుండా యూనివర్శిటీ పరిధిలో రీసెర్చ్ విభాగం నందు భవిష్యత్ అవసరాల కోసం ఈ నిభంధనావళి అందరికీ మార్గ దర్శకంగా పని చేస్తుందని అన్నారు. ఏ.కే. యూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ హరిబాబు మాట్లాడుతూ ఆంధ్ర కేసరి యూనివర్శిటీ పరిధిలో పరిశోధకులకు, పరిశోధనలో భాగస్వాములుగా ఉన్న రీసెర్చ్ డైరెక్టర్లను దృష్టిలో ఉంచుకుని పూర్తి స్థాయిలో నిబంధనలను పేర్కొంటూ తయారు చేసిన ఆంధ్ర కేసరి యూనివర్శిటీ పరిశోధక నిభంధనావళి అన్ని డిపార్టుమెంట్లకు చెందిన స్కాలర్లకు, గైడ్ లకు మార్గనిర్దేశనంగా ఉపయోగపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రస్తుత విద్యా సంవత్సరంలో ఆంధ్ర కేసరి యూనివర్శిటీ పరిధిలో గల ఏ.కే.యూ ప్రాంగణంతో బాటు మరో మూడు పరిశోధనా కేంద్రాల ద్వారా వివిధ అంశాలలో మొత్తం 52 మంది పరిశోధక విద్యార్థులు చేరి తమ పరిశోధనలను కొనసాగిస్తున్నట్లు ఆంధ్ర కేసరి యూనివర్శిటీ రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ కౌన్సిల్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎన్.నిర్మలామణి తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర కేసరి యూనివర్శిటీ కళాశాల ప్రిన్సిపాల్, ఏ.కే.యూ రీసెర్చ్ అడ్వైజరీ కమిటీ సభ్యులు ప్రొఫెసర్ గుత్తి రాజ మోహన్ రావు, రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ విభాగం డైరెక్టర్, వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎన్ నిర్మలా మణి, ఏ.కే. యూ సి.డి.సి డీన్ ప్రొఫెసర్ సోమశేఖర తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారిని దర్శించుకున్న కూటమి నాయకులు



శతఘ్ని న్యూస్: పిఠాపురంలో జరగనున్న జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు విజయవంతం కావాలని తిరుమల వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న అమలాపురం జనసేన నాయకులు నల్లా శ్రీధర్. తిరుమల కలియుగ దైవం శ్రీ బాలాజిని దర్శించుకున్న అమలాపురం కూటమి నాయకులు నల్లా శ్రీధర్, ఏడిద శ్రీను, నల్లా సుబ్బారావు, బెండా సతీష్, నల్లా పెద బుజ్జి మరియు జక్కం కృష్ణారావు.

శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
మంగళవారం, 04 మార్చి 2025

## నిరుపేద కుటుంబాలకు కష్టం వస్తే ఆదుకునే పార్టీ జనసేన పార్టీ



శతఘ్ని న్యూస్: జనసేన పార్టీ అధినేత ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో ఆత్మకూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ నలిశెట్టి శ్రీధర్ సూచనల మేరకు జనసేన పార్టీ ఆత్మకూరు నియోజకవర్గం ఉపాధ్యక్షులు & ఆత్మకూరు నియోజవర్గ చిరంజీవి యువత అధ్యక్షులు&సంగం మండల సీనియర్ నాయకులు దాడి భాను కిరణ్ ఆధ్వర్యంలో ఆత్మకూరు నియోజకవర్గ జనసేన పార్టీ సీనియర్ నాయకులు చదలవాడ హరీష్ కుమార్(ఎన్.ఆర్.ఐ), జనసేన పార్టీ ఆత్మకూరు నియోజకవర్గ ఉపాధ్యక్షులు దాడి భానుకిరణ్, దువ్వూరు జనసేన పార్టీ సీనియర్ నాయకులు తోకల శ్రీధర్ ల సహకారంతో నిరుపేద కుటుంబాలకు కష్టం వస్తే ఆదుకునే పార్టీ జనసేన పార్టీ అనే నినాదంతో సోమవారం సంగం మండలంలోని సిద్ధిపురం అనసూయ నగర్ గ్రామపంచాయతీ నందు తాండ్ర లక్ష్మయ్య నిరుపేద కుటుంబానికి నెలకు సరిపడా నిత్యవసర సరుకులు ఆత్మకూరు నియోజవర్గ జనసేన పార్టీ ఆత్మకూరు నియోజకవర్గం ఉపాధ్యక్షులు & ఆత్మకూరు నియోజకవర్గ చిరంజీవి యువత అధ్యక్షులు దాడి భాను కిరణ్ చేతుల మీదుగా అందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సంగం మండల సీనియర్ నాయకులు & సంగం మండల చిరంజీవి యువత అధ్యక్షులు అత్తిపాటి కృష్ణమోహన్, జనసేన పార్టీ సంగం మండల సీనియర్ నాయకులు నెల్లూరు వెంకటేశ్వర్లు, గండవరపు వెంకటేష్, సురేష్, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొనడం జరిగినది.

## ఆర్తులకు అండగా వేణుగోపాల్ రెడ్డి..!

శతఘ్ని న్యూస్: జనసేన నాయకుడు, పేదల ఆశాజ్యోతి, ఎన్వీఆర్ ట్రస్ట్ అధ్యక్షుడు ఎన్. వేణుగోపాల్ రెడ్డి సోమవారం పలువురు ఆర్తులు, అనారోగ్య బాధితులు, విద్యార్థులు, ఆలయాలకు ఆర్థిక సహాయం అందజేశారు. చదళ్లలోని ఆయన నివాస గృహం వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో మాగాండ్లపల్లి పంచాయతీ భరినేపల్లిలో ఓంశక్తి అమ్మవారి ఆలయ నిర్మాణానికి రూ.60 వేల విలువైన సామాగ్రిని అందజేశారు. అదేవిధంగా బత్తలాపురం కవితకు రూ. 10000/–, నల్లరాలపల్లి వరలక్ష్మికి 10,000/–, ఉలవలదిన్నె బి.నారాయణకు రూ. 7000/–, బీర్జేపల్లి మదన్మోహన్ కు రూ.7000/, మదనపల్లిలో క్యాన్సర్ పేషెంట్ అర్షియాకు రూ. 5000/–, కొత్తపేటలో క్యాన్సర్ పేషెంట్ ఖాదర్ బాషా కు రూ. 10000/– వైద్య సహాయం నిమిత్తం అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకుడు ఎన్వీఆర్ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి శివకుమార్ రెడ్డి, నరేంద్ర రెడ్డి, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.




